W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-2-2026

## వద్ది రాజు ప్రచారం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో కొత్తగూడెం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్ని విధాలా గొప్పగా అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.



06

కల్లూరు ప్రజల దీవెనలతోనే ఇంత వాడినయ్యాను

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# నేను పుట్టిన ఈ గడ్డకోసం ఎందాకైనా నడుస్తా

నేను పుట్టిన ఈ కల్లూరు గడ్డకోసం ఎందాకైనా నడుస్తా...కల్లురూ ప్రజల దీవెనలతోనే ఇంత వాడినయ్యాను అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం రోడ్ షోలో మంత్రి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ , కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డుల అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

సత్తుపల్లి, మహా





08

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మానవత్వం చాటుకున్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కొత్తగూడెం వెళ్లి వస్తుండగా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండలం రమాంజి గూడెం గ్రామం వద్ద ట్రాక్టర్ ఫాల్టీ కొట్టి ప్రమాదం జరిగి డ్రైవర్ ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయాడు.అది గమనించిన రేగా వెంటనే కారు దిగి క్షతగాత్రులను పరిశీలించి వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు.



06

## బొగ్గు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వండి

నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. బుధవారం సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి రవాణా నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.



03



## మారు పేర్ల సమస్యతో పదిహేనేళ్లుగా పిల్లలకు ఉద్యోగాలు లేవు

### అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు

**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థలో ముప్పై సంవత్సరాల పాటు సేవలు అందించి అనారోగ్య కారణాలతో మెడికల్ ఇన్వాలిడేషన్ పొందామని, కేవలం మారు పేర్లు కారణంతో గత పదిహేనేళ్లుగా పిల్లలకు రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాలను నిలిపివేస్తున్నారని, దీనివల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధిత మాజీ సింగరేణి కార్మికులు వాపోయారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. సమస్యను అర్థం చేసుకుని శాసనసభలో గళమెత్తిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రామగుండం, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, ఇతర కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులకు, జాతీయ యూనియన్ నాయకులకు ఈ సందర్భంగా బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో లేబర్ కమిషన్ సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం మారుపేర్లతో బాధపడుతున్న కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధుల చొరవతో సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని, పిల్లలకు ఉద్యోగాలు దక్కుతాయని ఆశిస్తున్నామని మారు పేర్ల బాధితులు తెలిపారు. కార్యక్రమంలో పి సురయ్య, కె రమేష్, బి నగేష్, ఏ నరేష్, ఏ రంజిత్ కుమార్, పెంటయ్య, సైదులు, బాలు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి



**ఖమ్మం మహా :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో నామినేషన్ సజావుగా జరిగిందని, రెబెల్ అభ్యర్థులు అందరికూడా విరమించు కొన్నారని, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరు సమిష్టిగా కృషి చేయాలని తద్వారా అన్ని మున్సిపాలిటీల లో కాంగ్రెస్ విజయబావుటా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇప్పటికీ ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక వార్డు కౌన్సిలర్ ఏకగ్రీవం ఐనదని, శ్రేణులు అందరు వారి పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలనికోరారు. జిల్లాలో చాలా వరకు టీడీపీ,సీపీఐ శ్రేణులతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. మన ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి సల్పుతున్నారని పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అదేవిధంగా మహిళలను మహాలక్ష్మిలనుచేయాలని డ్వాక్రా గ్రూప్ ద్వారా వడ్డీ లేని రుణాలు,రైతులకు గత ప్రభుత్వం అటకెక్కించిన వ్యవసాయ పరికరాల రాయితీ మరల ప్రవేశ పెట్టారని,పేదలకు విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్,గురుకులాలలో నాణ్యమైన మెనూ, ఇతర సౌకర్యాల చార్జీలపెంపు, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరుస్తున్నారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడుతున్న ప్రజా పాలన ప్రభుత్వానికి జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని శ్రేణులు అందరు ఐక్యంగా పని చేయాలని కోరారు.

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నేత తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు




**తల్లాడ, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ నేత రాయల రాము ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుగంధర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పస్తం మద్దిరామయ్య, పాషా, గుండ్ల వెంకటేశ్వర్లు, యువకులు ఉన్నారు.

# మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు

### జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకమని అన్నారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికీ తగిన వనరులు ప్రాతినిధ్యం ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా మహాత్మ గాంధీ కలలుగన్న “సర్వోదయం” భావన అణగారిన వర్గాల విద్య గౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సామాజిక ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరునికీ నిరంతర ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ విలువలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం న్యాయం సాకారమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని సమానత్వం న్యాయం గౌరవం కోసం నిలబడతామని ఏ రూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించబోమని ప్రతిజ్ఞ చేశారు. దయ సానుభూతితో సమాజంలోని ప్రతి ఒక్కరినీ చూడడంతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తమ గళాన్ని వినిపిస్తామని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ న్యాయమైన సామరస్యపూర్వకమైన సాధికారత కలిగిన తెలంగాణ రాష్ట్రం భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎ.శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎస్.త్రినాథ్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వైకల్యాల గుర్తింపు శరవేగంగా పూర్తి చేయాలి



**నేలకొండపల్లి, మహా:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలో ఉన్న వైకల్యాల గుర్తింపు ప్రక్రియ ను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం స్పెషల్ ఎడ్యుకేటర్స్ తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ పాఠశాల లో విద్యార్థులను తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వారిలో ఉన్న లోపంను గుర్తించి ఆన్లైన్ చేయాలని సూచించారు. మొత్తం 21 మంది రకాల వైకల్యాలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థి లోపం ను గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి అవసరమైన యంత్రాలు, పరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా 'పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే ను ఉపాధ్యాయులు బాధ్యత గా తీసుకోవాలని సూచించారు. తొలుత ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలను గుర్తించాలని... ఆ తరువాత స్పెషల్ ఎడ్యుకేటర్స్ రెండో విడత లో సర్వే చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. మండలంను రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి బాలికల ఉన్నత పాఠశాల లను నాలుగు క్లస్టర్స్ గా విభజించినట్లు తెలిపారు. మండలం లోని ప్రాథమిక పాఠశాల లు-40, ప్రాథమికోన్నత పాఠశాలలు-5, ఉన్నత పాఠశాలలు-13 లో సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే గుర్తింపు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, కృష్ణారావు, నరేష్, సాంబశివరావు లు ఉన్నారు.

# బొగ్గు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వండి

- ఇకపై రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలి
- 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలి
- ఏరియా జీఎంలకు సీఎండీ డి.కృష్ణ భాస్కర్ ఆదేశం






**భద్రాద్రి బ్యూరో, మహా:** నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. బుధవారం సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి రవాణా నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)ె s.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్)గౌతమ్ పొట్రు, డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్)టి.శ్రీనివాస్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పోటీ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిశీలన

**సత్తుపల్లి, ఫిబ్రవరి 4: మహా:** స్థానిక పురపాలక సంఘం 2026 సాధారణ ఎన్నికలలో భాగంగా పోటీలో పాల్గొంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల నియమావళి అనుసరిస్తూ అభ్యర్థి చేయవలసిన ఖర్చు రిజిస్టర్ ను మూడు దశలుగా తనిఖీ చేయనున్నట్లు మునిసిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అధికారులు తెలిపారు. మొదటి దశ 05/02/2026 ఉదయం 10 గం" నుండి సాయంత్రం 5 గం"వరకు. రెండవ దశ 07/02/2026 ఉదయం 10 గం"నుండి సాయంత్రం 5 గం"వరకు. మూడవ దశ 09/02/2026 ఉదయం 10 గం"నుండి సాయంత్రం 5 గం"వరకు సత్తుపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించబడునుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. దశలవారీగా జరిగే ఎన్నికల వ్యయ రిజిస్టర్ తనిఖీ కార్యక్రమంలో పురపాలక సంఘ ఎన్నికల పోటీ దారులు నిర్దేశించిన సమయంలో స్వయంగా,ఎన్నికల ఏజెంట్ , అధికృత వ్యక్తి సహాయంతో తమ రిజిస్టర్ అందజేయాలని సూచించారు.

## ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తా..





**వైరా, ఫిబ్రవరి 4 (మహా న్యూస్):** రాజకీయాల్లో కూడా సేవ చేసే భాగ్యం కలిగించిన కల్పించినందుకు ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉండ్రు వరలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన ఆమె తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఎప్పటినుంచో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాపా మురళీకృష్ణ, 20 వార్డు మాజీ కౌన్సిలర్ గూగులోతు లక్ష్మీబాయి, ఉండ్రు శ్యాంబాబు భిక్య, గదసందుల దరగయ్య, షాక్ రహీం గుండెల రవి కుమార్ తేజవత్ రాము, షాక్ హుస్సేన్, గుగులోతు విజయ్ , ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 వేల నగదు మాయం...!





**నేలకొండపల్లి, మహా:** వైద్య పరీక్షల నిమ్మిత్తం.... ఖమ్మం హస్పిటల్ కు వెళ్తున్న ప్రయాణికుడు కు చెందిన నగదు మాయమైయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికులను తనిఖీ చేయగా... ఆచూకీ దొరకకపోవటంతో కోదాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవాలని స్థానిక పోలీసులు సూచించారు...వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, మునగాల మండలం లోని తాడ్వాయి గ్రామానికి చెందిన వి.సైదులు అనే వ్యక్తి బుధవారం ఖమ్మం లో హస్పిటల్ వైద్య పరీక్షల కోసం వచ్చేందుకు కోదాడ నుంచి ఖమ్మం ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఆతను వద్ద రూ.20 వేల నగదు ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం'కు రాగానే జేబులో డబ్బులను చూసుకున్నాడు. కానీ జేబులో డబ్బులు కనిపించలేదు. విషయం ను కండక్టర్ కు చెప్పటంతో బస్సు ను నేరుగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొచ్చారు. స్థానిక పోలీసులు విషయం ను తెలుసుకుని ప్రతీ ప్రయాణికుడు ను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. బస్సు అంతా గాలించారు. కానీ డబ్బులు మాత్రం దొరకలేదు. దీంతో బాధితుడు బోరున విలపించారు. కోదాడ బస్సు ఎక్కినందున్న అక్కడ చోరీ ఏమైనా జరిగిందా లేక... జేబులో పర్స్ పడిపోయిందా అనే విషయం ను కోదాడ బస్ డిపో లో సీసీ కెమేరాల ను పరిశీలించి అక్కడే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని స్థానిక పోలీసులు సూచించటంతో బాధితుడు కోదాడ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.



## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

**నేలకొండపల్లి, మహా:** పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ఆదేశించారు. మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని సూచించారు. పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యచరణ ను రూపొందిచినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయం గడువు. దగ్గరకు వస్తున్నందున్న విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్, ఉపాధ్యాయురాలు సత్యవతి లు ఉన్నారు.

## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి



**నేలకొండపల్లి, మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ బాస్ (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడీఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం కు గురై బాధపడుతూ మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ అశోక రాణి చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.



# నూతన ఎంపీడీవోకి సన్మానం

**పినపాక, మహా:** నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పినపాక ఎంపీడీవో వెంకటేశ్వర్ రావుకు భూపాలపట్నం సర్పంచ్ తొలేం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష, తోగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చ నవీన్ శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ అందరూ పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి విషయంలో వెనకాడేది లేదని అంటూ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో చిట్టిమల్ల ప్రసాద్, రాజమళ్ళ సాయికుమార్, సల్లా మోహన్, నక్క సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం



**పినపాక,మహా:** పినపాక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ గొంది గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సమానత్వం, న్యాయం, సోదరభావం ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ సహాయకులు వై.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు అఖిల్, జిపిఓలు సతీష్ కుమార్, వెంకటమ్మ, లక్ష్మయ్య, నాగయ్య, నాగరాజు, రామకృష్ణ, నవీన్, యువకుమార్, ముద్రాక్షకులు రవికుమార్, భూభారతి ఆపరేటర్ అఖిల్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం అండగా ఉంటా..



**వైరా, ఫిబ్రవరి 4 (మహా న్యూస్):** తనపై నమ్మకం ఉంచి ప్రజలు ఆదరించి గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తానని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కట్ల సంతోష్ పేర్కొన్నారు. బుధవారం ఆ వార్డులో ఆయన స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉండి ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని, పార్టీ అధికారంలో ఉన్నందున ప్రజలకు సేవలు అందిస్తానని వివరించారు. స్థానికుడునైన నేను తొలిసారిగా బరిలో ఉంటున్నానని, ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. యువకులు, మహిళలు ప్రజల నుండి ఆయనకు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, ముదిగొండ్ల మహేష్, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమని త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ ధర్మారావు స్పష్టం చేశారు. బుధవారం చాతకొండలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల సందర్భంగా 60 డివిజన్లో బిజెపి పార్టీ తరఫున నుండి 60 మంది అభ్యర్థులను నిలబెట్టడం జరిగిందని తెలిపారు. వీరి విజయం కోసం పలు డివిజన్లో విస్తృత ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా బిజెపి అభ్యర్థులకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తూ కార్పొరేషన్ పీఠం కూడా దక్కించుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాల్లో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటుగా అర్హులందరికీ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రాంతానికి నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తుందన్నారు. నిరుపేదలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దీనికి అవసరమయ్యే నిధులను కేంద్రం మంజూరు చేస్తుందన్నారు. పట్టణాల అభివృద్ధికి కేంద్రం నిధులను పుష్కలంగా విడుదల చేస్తుందన్నారు. ముఖ్యంగా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు కేంద్రం నిధులుస్తుంటే ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం బయటకు చెప్పడం లేదన్నారు. పైపెచ్చు మోడీ ప్రభుత్వాన్ని రేవంత్ సర్కార్ విమర్శించడం పనిగా పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు తూట్లు పొడిచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఉన్న సింగరేణిని బతికిస్తుంది మోడీ ప్రభుత్వమేనని బిజెపి నేత ధర్మారావు స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో అభివృద్ధి కొరకు కేంద్రం నిధులు ఇస్తుందని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధికి ఒక దిక్కు మోడీ ప్రభుత్వం సహకారం అందిస్తుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ భ్రష్టు పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తే సింగరేణి మరింత అభివృద్ధి బాట పడుతుందని ధర్మారావు పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉండే నిరుద్యోగ యువతకు రేవంత్ సర్కార్ ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కె.వి రంగా కిరణ్, జీవీకే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అలుగు మరమ్మతుకు నిధులు మంజూరు





**పినపాక,మహా:** పినపాక, గోపాలరావు పేట, తోగ్గూడెం గ్రామాలలో చెరువులను డి ఈ నాగమల్లేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆనాటి అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ కక్కుర్తి పనులతో కప్పలకుంట, బాపని కుంట, చీమలచెరువు అలుగుల మరమ్మత్తులు నాసిరకంగా నిర్మించారు అందుకే మూడు చెరువుల అలుగులు ధ్వంసం అయ్యాయి అని,అప్పటి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాసుల కోసం ఆశపడ్డ కాంట్రాక్టర్ నాశరకంగా నిర్మించి ఉంటారని వారు చేసిన అన్యాయానికి ప్రభుత్వ సొమ్మును లూటీ చేయడమే కాకుండా నాలుగు సంవత్సరాలుగా నీటి ఎద్దడితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలపడంతో అలుగుల ఎస్టిమేట్ తీసుకొని త్వరగా పనులు వచ్చే విధంగా కృషి చేస్తామని డి ఈ నాగమల్లేశ్వరరావు తెలిపారు. అలాగే బాపని కుంట అలుగు మరమ్మత్తులకు 9 లక్షల మంజూరయ్యా అని త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు బాపరకుంట రైతులకు తెలిపారు. అక్కడినుండి మూడు కిలోమీటర్లు అడవిలో నడిచి స్వయంగా చెక్ డ్యామ్ పరిశీలించారు. అన్ని చెరువులను పరిశీలించిన డి ఈ నాగమల్లేశ్వరరావు కావలసిన పనులు ఎస్టిమేషన్ వేసి పంపి పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, తోగ్గూడెం ఉప సర్పంచ్ అచ్చ నవీన్, రైతులు గంగరబోయిన , పులిగుజ్జు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**పినపాక,మహా:** పినపాక మండలం మల్లారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండి లక్ష్మీ దశదిన కర్మల కార్యక్రమానికి బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, బండి లక్ష్మీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన..

**మణుగూరు, మహా :** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మణుగూరులోని ఎం.పీ.హెచ్.సి.లో క్యాన్సర్ వ్యాధులపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సమయానికి చికిత్స తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్, డాక్టర్ సునీల్, డాక్టర్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ డి పరంగిణి, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఏఎన్ఎం రాధ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నానునగర్ తండా పాఠశాల పట్ల ఐటీడీఏ పీవో సంతృప్తి



**కారేపల్లి, మహా:** నాను నగర్ తండా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ భారతి పని విధానం నచ్చి ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం మెచ్చుకున్నారు.సింగరేణి మండల పర్యటనలో భాగంగా నాను నగర్ తండా ప్రాథమిక పాఠశాలను ఐటిడిఏ పీఓ రాహుల్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పిల్లలను కొన్ని ప్రశ్నలు అడగగా చక చకా సమాధానం చెప్పారు. ప్రతి పిల్లవాడు పాఠశాల యూనిఫాంలో ఉండడం,ఆయన అడిగిన ప్రశ్నలకు పిల్లలు తెలివిగా సమాధానం ఇవ్వడంతో సంతృప్తి చెందిన హెడ్మాస్టర్ భారతీను మెచ్చుకున్నారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు.

# పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు..

**మణుగూరు, మహా :** మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ పరిధిలోని సాంబాయిగూడెం, చిక్కుడు గుంట ప్రాంతంలో పట్టా భూముల పేరుతో అక్రమంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక రైతులు, మండల బీజేపీ నాయకులతో కలిసి ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు సంబంధిత పట్టా భూముల్లో సేద్యం సాగుతుండగా, అదే సర్వే నెంబర్లతో టీజీఎండీసీ ద్వారా అనుమతులు పొంది గోదావరి నదీ మధ్యభాగంలో భారీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు. దీని వల్ల లంక భూములు గోదావరి వరదల సమయంలో తీవ్ర కోతకు గురవుతున్నాయని, ఫలితంగా ఆ ప్రాంతంలో వ్యవసాయం చేసుకునే సన్నా, చిన్నకారు రైతులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ఎన్ఓసీలు మంజూరు చేసిన రెవెన్యూ అధికారులు, అనుమతులు ఇచ్చిన మైనింగ్ టీజీఎండీసీ అధికారులు, రైసింగ్ కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పున్నం బిక్షపతి, జిల్లా నాయకులు కుంజా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళీ మోహన్ రాజు, గణపారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






## 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరలక్ష్మి, శ్యాంబాబు దంపతులకు ఘన సన్మానం.

**వైరా మహా :** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉండ్రు వరలక్ష్మి, శ్యాంబాబు దంపతులను ఆ వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఆ దంపతులను ప్రజలు ఆప్యాయంగా ఆదరించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. తామంతా ముక్కుమూడిగా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మహిళలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే వైరా మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాల్లో ప్రజలందరికీ సుపరిచితురుగా ఉన్న వారు ప్రచారానికి ఇంటింటికి రావడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారమే టీఆర్‌పీ లక్ష్యం



**మణుగూరు, మహా :** బీసీల రాజ్యాధికారమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షులు బోడపట్ల శివాజీ గౌడ్ పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కార్యనిర్వాహకుడు, ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఇంచార్జ్ బంగారపు నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలను మణుగూరు పట్టణంలోని శ్రీ విద్యాభ్యాస్ పాఠశాలలో విద్యార్థుల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రెండున్నర కోట్ల జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల సాధన కోసం ఏర్పడిన పార్టీ అని తెలిపారు. సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పార్టీ పనిచేస్తోందన్నారు. ఇప్పటి వరకు అగ్రకులాల పార్టీల బీ-- ఫారమ్‌ల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నాయకులు అవమానాలు, ఎదురు చూపులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినప్పటికీ వారికి రాజకీయంగా న్యాయం జరగలేదని విమర్శించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు రాజేశ్వరి, నాయకులు మధు, మండల ఉపాధ్యక్షులు పెద్దోజు, సహాయక కార్యదర్శి కొరివి నరసింహారావు, తాడబోయిన బుచ్చయ్య యాదవ్, మండల యూత్ నాయకులు వైనాల నరేష్, ముదిగొండ వర్షిత్, సురపాక సాయికుమార్, ఓడపట్ల ప్రసాద్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల వేళ కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**సత్తుపల్లి, మహా:** పురపాలక సంఘ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రత్యర్థి బి.ఆర్.ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వరుస చేరికలు బి.ఆర్.ఎస్ పార్టీని కొంత సందిగ్ధానికి గురిచేస్తుంది. పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ తడికమళ్ళ వరలక్ష్మి ఆ పార్టీకి రాజీనామా చేసి 50 కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నూతనంగా పార్టీలో చేరిన సభ్యులను స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ అభివృద్ధి సత్తుపల్లి ప్రాంత నాయకత్వానికి తెలుస్తుందని, సత్తుపల్లి అభివృద్ధి గురించి స్థానికేతరులు మీడియా ముఖంగా విమర్శలు చేయడం ఆశాస్పదంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు అలకగానే పండగ కాదు అన్నట్టు బాహాటంగా పెద్ద భవనాలు నిర్మిస్తే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందవని, వంద పడకల ఆసుపత్రిలో వైద్య పరికరాలు, వివిధ విభాగాల డాక్టర్లను సమకూర్చాలని ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ ఆధ్వర్యంలో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# గూడెంలో వద్ది రాజు ప్రచారం



**భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో కొత్తగూడెం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్ని విధాలా గొప్పగా అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఎంపీ రవిచంద్ర బుధవారం సాయంత్రం 12వ డివిజన్ పాత కొత్తగూడెం, 25వ డివిజన్ సన్యాసీ బస్తీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనను కలిసిన టీవీ ఛానెల్స్ ప్రతినిధులతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో కొత్తగూడెం జిల్లా కేంద్రంతో పాటు మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటు జరిగిందన్నారు. పట్టణంలో సుమారు 500 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పన జరిగిందని రోడ్ల విస్తరణ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుతో కొత్తగూడెం సుందరంగా మారిందన్నారు. రెండేళ్ల కిందట జరిగిన ప్రగతిని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్న విధ్వంసాన్ని ప్రజలు బేరీజు వేసుకుని కేసీఆర్ గొప్పతనాన్ని ప్రశంసిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎన్నికల ప్రచారానికి మహిళలు, యువత స్వచ్ఛందంగా, ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని కార్పోరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు,12వ, 25వ డివిజన్స్ అభ్యర్థులు కేశంశెట్టి సుజాత, వేముల ప్రసాద్ బాబు, దివ్యాంగుడు వై.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా

## సోషల్ మీడియాలో ప్రశంసల వెల్లువ







**పినపాక(ఆళ్లపల్లి):** మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మానవత్వం చాటుకున్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కొత్తగూడెం వెళ్లి వస్తుండగా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండలం రమాంజి గూడెం గ్రామం వద్ద ట్రాక్టర్ ఫాల్టీ కొట్టి ప్రమాదం జరిగి డ్రైవర్ ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయాడు. అది గమనించిన రేగా వెంటనే కారు దిగి క్షతగాత్రులను పరిశీలించి వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ రాగానే గాయాలైన వారిని అంబులెన్స్ లో ఎక్కించేందుకు చర్యలు చేపట్టారు. ఆస్పత్రికి తరలించే వరకు అక్కడే ఉన్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రశంశలు వచ్చాయి. రేగ మానవత్వంను పలువురు అభినందించారు.

# ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయం

- ఎర్ర జెండాతోనే సమస్యలకు పరిష్కారం
- సిపిఐ అభ్యర్థులకు ఘనవిజయాన్ని అందించండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ద్విముఖ పోటీల్లో సిపిఐదే ఘన విజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా కొత్తగూడెం కార్పొరేషన్ ను సిపిఐకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ సిపిఐ అభ్యర్థి సహేరా మహమ్మద్, 11వ డివిజన్ అభ్యర్థి పడాల ఆకాంక్ష, 12వ డివిజన్ అభ్యర్థి మంద నాగలక్ష్మిలను గెలిపించాలని కోరుతూ బుధవారం డివిజన్ల పరిధిలో ఇంటింటి ప్రచారం, బస్తి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ న్యాయమైన డివిజన్ల సంఖ్యతో కలిసి పోటీకి సిపిఐ సిద్ధపడినప్పటికి పొత్తుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రజాసమస్యలపై స్పందించేది, వాటి పరిస్కారంకోసం కృషిచేసేది సిపిఐనేనని ఎర్ర జెండాను ఇక్కడి ప్రజలు అనాదిగా ఆదరిస్తున్నారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు చేసే ఎర్రజెండా అభ్యర్థులను కౌన్సిల్‌కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఐని ఆదరించాలని కోరారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూనంనేని చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు



ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా గెలుపును సులభతరం చేసుకోవాలని సిపిఐ అభ్యర్థులకు నాయకులకు సూచించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎండి యూసుఫ్, కిలారు ప్రసాద్, పడాల భవాని, నర్సింహా, మల్లేష్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుందని వివరించారు. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125, 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పోటీలో నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు మద్యం ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఇల్లందు సీఐ సురేష్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# రంగంలోకి దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

- అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం
- గెలుపే లక్ష్యంగా ముందడుగు
- రెండు చైర్మన్లు కైవాసానికి అడుగులు
- కొత్తగూడెం మేయర్ పీఠం కూడా దక్కించుకునేందుకు పట్టు





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందడి జోరు అందుకుంది. నామినేషన్ల పర్వం, బీఫాముల ప్రక్రియ ముగియడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం అదేవిధంగా అశ్వరావుపేట, ఇల్లందు పట్టణాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని సూచన మేరకు ఎమ్మెల్యేలు ప్రచార రంగంలోకి దిగారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వారు గెలుపు కోసం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు బుధవారం పలు డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. మేయర్ పిఠాన్ని కాంగ్రెస్ దక్కించుకునే విధంగా ఎమ్మెల్యే వెంకట్రావు ప్రచారం చేయడం ఓటర్లను ఆకట్టుకుంది. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు పుష్కలంగా మంజూరు అవుతాయని ప్రజలకు తెలియజేశారు. ఇల్లందులోని ఎమ్మెల్యే కోరం కనకయ్య పలు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే స్వయంగా ఓటర్లను కలిసి తమ పార్టీ వారిని గెలిపించాలని అభ్యర్థించారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ తన నాయకుల కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. ఇల్లందు అశ్వరావుపేట మున్సిపాలిటీలలో చైర్మన్ ల పదవులు దక్కించుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విస్తృతంగా శ్రమిస్తున్నారు. కొత్తగూడెం మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకునే బాధ్యతను రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులకు అప్పగించిన విషయం తెలిసిందే.

# గిరిజన బిడ్డలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టింది

**కారేపల్లి, మహా:** గిరిజన బిడ్డలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సింగరేణి మండలం లోని ఉసిరికాయలపల్లి, రేలకాయలపల్లి ఆశ్రమ స్కూలు, నానునగర్ తండా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. పిల్లలు సరిగా రాయడం చదవడం పట్ల వెనుకబడి ఉన్నారని గ్రహించి కనీసం పిల్లలకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు తప్పులు రాయడం, ఇంగ్లీష్ పదాలు సరిగా రాయకపోవడం మరియు బాలశిక్ష పుస్తకాలలోని పాఠ్యాంశాలను చదవడంలో కొందరు పిల్లలు వెనుకబడి ఉన్నారని అందుకు ఉపాధ్యాయులు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా చూడాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు అయిపోయే వరకు విద్యార్థినీ విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే వారిని పాఠశాలలకు తీసుకొని రావాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి మనసులో భయాలు పెట్టుకోకుండా బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని, సంబంధిత ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించి వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రేలకాయలపల్లిలో





విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకుని పదవ తరగతి పిల్లలకు ప్రత్యేక మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనము అందించి వారి విద్యాభ్యాసం సక్రమంగా నడిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఏ సి ఎం ఓ రాములు, డి ఈ రాజు, ఏ ఈ మహేందర్, ఏ టి డి ఓ రమేష్, ఎస్ సి ఆర్ పి బాల మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**వైరా, మహా :** వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సైదులు సూచించారు. బుధవారం ఆయన వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి హస్తము గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రైతు భరోసా, రైతు బీమా తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రజలందరికీ పథకాల అందాలంటే అధికార పార్టీని ఆదరించాలని కోరారు. ప్రజల నుండి ఆయనకు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# నేను పుట్టిన ఈ కల్లూరు గడ్డకోసం ఎండాకైనా నడుస్తా

**సత్తుపల్లి, మహా:** నేను పుట్టిన ఈ కల్లూరు గడ్డకోసం ఎండాకైనా నడుస్తా...కల్లురూ ప్రజల దీవేనలతోనే ఇంత వాడినయ్యాను అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం రోడ్ షోలో మంత్రి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ , కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డుల అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కల్లూరు ప్రజల కోరిక మేరకు, నా సొంత గడ్డని మున్సిపాలిటీగా చేసుకునే అవకాశం, అదృష్టం నాకు దక్కింది...అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైంది అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా కూడ దశాబ్ద కాలంగా అభివృద్ధి దూరంగా ఉన్న ఈ కల్లూరు ప్రాంతాన్నిఅభివృద్ధి చేసి చూపే బాధ్యత నాది..అని కల్లూరు మున్సిపాలిటీ ప్రజలకు హామీ ఇచ్చారు. కల్లూరు మున్సిపాలిటీ నా సొంత మున్సిపాలిటీ గా భావిస్తున్నా.., దీన్ని రాష్ట్రంలోనే నెం.1 గా తీర్చిదిద్దుతా.. అద్భుతమైన మున్సిపాలిటీ భవనం కట్టుకుందాం..కాంగ్రెస్ ని గెలిపించిన వెంటనే 25కోట్ల కేటాయించి అభివృద్ధి చేస్తా అని కల్లూరు పై వరాల జల్లు కురిపించారు. అవసరం అయితే ఇంకా నిధులు తీసుకోస్తా అని అన్నారు. ఎన్నికల బాధ్యతల దృష్ట్యా మళ్లీ మళ్లీ నేను ప్రచారానికి రాకపోయిన మీ అందరి ఆశీస్సులతో 20 వార్డులకు 20 వార్డులు కాంగ్రెస్ పార్టీని గెలిపించి, కల్లూరు ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కి బహుమానంగా ఇవ్వాలి. ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేయాలి అని ఓటర్ మహాశయులను కోరారు. ప్రత్యర్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క ఎమ్మెల్యే లేడు, ఒక్క ఎంపీ లేడు, నిధులు తెచ్చేందుకు నాయకులు లేరు, అధికారము లేదు, అధికారం లేని వారు కూడా అభివృద్ధి చేస్తానంటే నమ్మేదెలా? పాముకి పాలు పోసి పెంచాం..అది చిన్నపామే..కాని పెద్ద కర్రతో కొట్టాలి.మాయమాటలు చెప్పి పదేండ్లు గడిపారు..ఒక్క ఇళ్లు కూడ ఇయ్యనోళ్లు కూడ మాట్లాడుతున్నారు..ఇప్పుడు అవాకులు,చెవాకుల పెలుతున్నారు. వారికి నా కల్లూరు ప్రజలు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తగిన బుద్ధి చెపబుతారు అని ఆశిస్తున్నాను అని అన్నారు.





